# ఆదిలాబాద్ సూర్య

తెలుగు దినపత్రిక

www.suryaa.com

సూర్య 18 వ వసంతంలోకి...

బుధవారం 16 ఏప్రిల్ 2025 పేజీలు 04

★ మంచిర్యాల ★ నిర్మల్ ★ కొమురం భీం ఆసిఫాబాద్




ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను

# వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,ఏప్రిల్ 15,సూర్య మేజర్ న్యూస్ :**

నిరుపేదలకు గూడు కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వరరావు లతో కలిసి



మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, గృహ నిర్మాణశాఖ అధికారులు, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, అర్హుల జాబితా ఎంపిక, త్రాగునీటి సరఫరా అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, వివిధ శాఖల మంత్రులు, ఉన్నత అధికారులతో హైదరాబాద్ లో అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి చట్టం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, అర్హుల ఎంపిక, త్రాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహించారని తెలిపారు. ఈ నేపథ్యంలో భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం ద్వారా భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని, నూతన చట్టంలోని అంశాలను ప్రతి అధికారి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా పైలెట్ గ్రామాలలో ప్రారంభించిన నమూనా ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, మండలాలలో పైలెట్ గ్రామాలు కాకుండా ఇతర గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాను ఇందిరమ్మ కమిటీ సభ్యుల సహకారంతో క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, అత్యంత పేదవారిని గుర్తించి, వారికి ప్రాధాన్యతనిస్తూ జాబితా రూపొందించాలని, అనర్హుల వివరాలు జాబితాలో లేకుండా పారదర్శకంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ( మిగితా...2లో )

## ద్విచక్ర వాహనంపై తరలిస్తున్న దేశీదారు పట్టివేత

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

అదిలాబాద్ మండల కేంద్రంలోని భీంసరి గ్రామం వద్ద మోటార్ సైకిల్ పై దేశి దారు మద్యం తలిస్తుండగా పట్టుకున్నట్టు ఎక్సైజ్ ఎస్సై విజేందర్ తెలిపారు.మంగళ వారం(ప్రొహిబిషన్)ఎక్సేషన్ స్టేషన్ అదిలాబాద్ నిర్వహించిన దాడుల్లో ఆదిలాబాద్ రూరల్ మండలం భీంసరి గ్రామానికి చెందిన అలిశెట్టి అభిలాష్ మహారాష్ట్రలోని చనాక నుంచి అక్రమంగా 18 వేల విలువగల దేశి దారు మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసినట్లు తెలిపారు ఎక్సైజ్ ఎస్సై విజేందర్ మాట్లాడుతూఎవరైనా దేశి దారు,నాటు సారా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది హన్మంత్, శ్రీధర్,ధనరాజ్ పాల్గొన్నారు.



# పారదర్శకంగా

## ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు

- విద్య, వైద్య రంగానికి పెద్ద పీట
- మురుగుకాలువలు, మంచినీటి సౌకర్యం కొరకు ప్రత్యేక నిధులు
- పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ



**మంచిర్యాల ప్రతినిధి,ఏప్రిల్ 15,సూర్య మేజర్ న్యూస్:**

ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కొరకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమాభివృద్ధి పనులను పాడదర్భరంగా అమలు చేస్తూ అర్హులైన లబ్దిదారులకు పథకాలు ఫలాలు అందించే విధంగా అధికార యంత్రాంగం సమన్వయంతో కృషి చేస్తామని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. మంగళవారం రాజీపేట-బల్లార సెక్షన్ ఎల్.సి. సం.57లో జిల్లాలోని రవీంద్రఖని-మంచిర్యాల మధ్య రైల్వే లైన్ 226/16-18 కి.మీ వద్ద నిర్మించిన రైల్వే ఓవర్ బ్రిడ్జను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వివేకానంద, రోడ్లు-భవనాల శాఖ ఎస్.ఈ.కె.రాము,క్యాతనపల్లి మున్సిపల్ కమీషనర్ రాజులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తూ పారదర్శకమైన పాలన అందిస్తుందని, రాష్ట్ర అభివృద్ధిలో ప్రతిష్టాత్మకమైన నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో రామకృష్ణాపూర్, బి-జోన్ ప్రాంత వాసుల చిరకాల వాంచ రైల్వే ఓవర్ బ్రిడ్జను ప్రారంభించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ రైల్వే ఓవర్ బ్రిడ్జి ద్వారా వాహన రాకపోకలు, ప్రయాణం సులభతరం అవుతుందని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టి అమలు చేయడం జరుగుతుందని, సింగరేణి కార్మికుల పెన్షన్ పెంపొందించే దిశగా కృషి చేస్తామని తెలిపారు.ఎన్నికలలో గెలిచి 3 నెలల్లో వంతెనను ప్రారంభించాలనే ధృఢ సంకల్పంతో గుత్తేదారుకి రావలసిన నిధులు, భూ నిర్వాసితులకు

మిగితా..2లో

భూభారతి చట్టం ద్వారా

# భూసమస్యలకు శాశ్వత పరిష్కారం

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

**నిర్మల్ ఏప్రిల్ 15, సూర్య మేజర్ న్యూస్.**

భూభారతి చట్టంపై ప్రతి అధికారి పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ భూభారతి (రికార్డ్ ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్)-2025 చట్టంపై రెవెన్యూ అధికారులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భవిష్యత్‌లో భూ సంబంధిత సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టం తీసుకొచ్చిందని తెలిపారు. భూభారతి చట్టం ద్వారా ప్రజల భూసమస్యల పరిష్కారం సులభతరం అవుతుందన్నారు. ఈనెల 17 వ తేదీ నుంచి అధికారులంతా గ్రామాల్లో గ్రామ సదస్సులు ఏర్పాటు చేసి గ్రామస్థులకు, రైతులకు భూభారతి చట్టంలో పొందుపరిచిన అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న భూ సమస్యల వివరాలు సేకరించాలన్నారు. భూభారతి చట్టాన్ని సమర్థవంతంగా అమలుపరచాల్సిన బాధ్యత అధికారులందరిపై ఉందని, నూతన చట్టం ప్రకారం భూములకు భూదార్ కార్డులు మంజూరు చేసే వెసులుబాటు కల్పించారని తెలిపారు. భూ విషయాలకు సంబంధించి చిన్న చిన్న సవరణల ప్రక్రియ అత్యంత సులువుగా, వేగంగా పూర్తవుతుందని తెలిపారు. అనంతరం చట్టంలో పొందుపరిచిన అన్ని అంశాలను కూలంకశంగా సుదీర్ఘంగా అధికారులకు కలెక్టర్ వివరించారు. ఈ అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి లు, తహసీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




ఊరు మందమర్రి చెరువు బఫర్ జోన్‌లో

# అక్రమ నిర్మాణాలు అపాలి

**- యువజన కాంగ్రెస్ చెన్నూర్ అధ్యక్షుడు ఎండి నయీామ్**



**మందమర్రి, ఏప్రిల్ 15, సూర్య మేజర్ న్యూస్**

ఊరు మందమర్రి చెరువు పరిధిలో చేపడుతున్న అక్రమ కట్టడాలు బఫర్ జోన్ పరిధిలోకి వస్తాయని, తక్షణమే కట్టడాలు ఆపాలని, నిర్మాణం చేపట్టిన కట్టడాలను కూల్చేయాలని యువజన కాంగ్రెస్ చెన్నూర్ అధ్యక్షుడు ఎండి నయీామ్ డిమాండ్ చేశారు. (మిగితా..2లో )

## బాలికలు స్వీయ పరిశుభ్రతను పాటించాలి

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ ఏప్రిల్ 15,సూర్య మేజర్ న్యూస్**

కౌమార దశలో బాలికలకు మొదలయ్యే ఋతుచక్రం స్వీయ పరిశుభ్రత గురించిన అవగాహన ,సానిటరీ పాడ్స్ పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ రాజర్షి షా మంగళవారం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల భుక్త పూర్ నందు ప్రారంభించారు. పింకీశే ఫౌండేషన్ వారు 33 ఉన్నత పాఠశాలలో , ఏడు కళాశాలలో చదువుతున్న విద్యార్థినులకు రెండు నెలలకు సరిపడా ఒక్కొక్కరికి రెండు ప్యాకెట్ల చొప్పున సానిటరీ పాడ్స్ ఉచితంగా సప్లై చేయడం జరిగినది.





ఈ కార్యక్రమం మూడు సంవత్సరాల పాటు కొనసాగిస్తామని ఫౌండేషన్ అధినేత అనిల్ గుప్తా తెలియ చేసినారు .తదనంతరం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన సభలో సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను కాలేజీ ప్రిన్సిపాల్‌లను కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లను ఆశా వర్కర్లను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకే కాకుండా సమాజంలో ఉన్న ప్రతి మహిళకు నారీ సమ్మాన్ పేరిట ఈ కార్యక్రమం కొనసాగుతుందని,ఈ వేసవిలో ,ఋతుచక్రంపై అవగాహన అపోహల నిర్మూలన,జరుగుతుందని, వేసవి తదనంతరం ఈ అవగాహన పాఠశాలలలో పిల్లలకు పింకిషి ఫౌండేషన్ ద్వారా ఇవ్వడం జరుగుతుందని ఫౌండేషన్ సెక్రటరీ శ్రీమతి శాలిని గుప్తా తెలిపారు.రుతుచక్రం పై అవగాహన కలిగి అపోహలు తొలగి తమతమ గౌరవాన్ని పెంచుకొని స్వీయ పరిశుభ్రతతో భవిష్యత్తులో ఎటువంటి అనారోగ్యం రాకుండా తమను తాము కాపాడుకుంటారని అందుకు తమ సంస్థ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గణేష్ జాదవ్ , డీఇఓ శ్రీనివాస్ రేడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్,జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారిణి మిల్కా ,డిప్యూటీ వైద్య ఆరోగ్య శాఖ అధికారిని సాధన,డాక్టర్ శ్రీధర్, నీతి ఆయోగ్ రాహుల్ రాథోడ్,విద్యా శాఖ సెక్టారల్ అధికారులు నారాయణ,సుజిత్ ఖాన్,శ్రీకాంత,ఉదయశ్రీ ప్రధానోపాధ్యాయులు రమేష్ రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
బుధవారం 16 ఏప్రిల్ 2025

# పారదర్శకంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు

## - పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ

మొదటి పేజీ తరువాయి...

అందవలసిన పరిహారం అంశాలను వేగవంతం చేసి పనులు త్వరగా పూర్తి చేసి వంతెన ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని రహదారులు, మురుగుకాలువలు, మంచినీటి సౌకర్యం కొరకు ప్రత్యేక నిధులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని, విద్య, వైద్య రంగానికి పెద్ద పీట వేస్తామని తెలిపారు. నిరుపేదలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా. ఉచితంగా సన్న బియ్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకు వంట గ్యాస్ ఇవ్వదంతో పాటు నిరుద్యోగ








యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంగా రాజీవ్ యువ వికాసం పథరం ద్వారా 60 వేల రూపాయలు నుండి 4 లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం అందించి రాయితీతో పాటు రుణ సదుపాయం కల్పించడం జరుగుతుందని తెలిపారు. అర్హత గల ప్రతి అభ్యర్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రవీంద్రఖని మంచిర్యాల మధ్య గల ద్యాతన్ పల్లి ప్రాంతంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రారంభించడంతో ప్రజల కష్టాలు తీరనున్నాయని, రాకపోకలు సులభతరం గాగా ప్రయాణం సుఖవంతంగా జరుగుతుందని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం అటవీ శాఖ అనుమతులు పొంది జాతీయ రహదారి 363లో ప్రమాద ప్రాంతాలను గుర్తించి రోడ్డు భద్రతా నియమాలలో వాహనదారులకు తెలిసే విధంగా సూచికలు ఏర్పాటు చేయంతో పాటు అతి వేగం వల్ల కలిగే నష్టాలను, రోడ్డు భద్రతా నియమాలు పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. క్యాతన్ పల్లి పరిధిలోని ఇంటింటికి త్రాగునీరు సరఫరా చేసే విధంగా 27 కోట్ల రూపాయలు డి.ఎం.ఎఫ్.టి., ఇతర నిధుల ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని లే-అవుట్ కలిగిన భూములలో జరిగే నిర్మాణాలకు మాత్రమే అనుమతులు జారీ చేసి విద్యుత్, నల్లా కనెక్షన్లు జందించడం జరుగుతుందని, మున్సిపల్ ప్రణాళికను అమలు చేయడం జరుగుతుందని. తెలిపారు. నిరుపేదలకు చౌకధరల దుకాణాల ద్వారా ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సన్నబియ్యంను విక్రయించకుండా లబ్దిదారులు వినియోగించుకోవాలని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా అర్హత గల నిరుద్యోగ యువత స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందని, ఈ పథకంలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ఎంపిక పూర్తి పారదర్శకంగా జరుగుతుండని తెలిపారు. పేద ప్రజలకు గూడు కల్పించాలను ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హత గల నిరుపేద లబ్దిదారులకు మాత్రమే ఇండ్లను కేటాయించడం జరుగుతుందని, ఈ క్రమంలో పదవీ విరమణ పొందిన సింగరేణి కార్మికులు తమ పెన్షన్ వివరాలు సమర్పించాలని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో నూతన రేషన్ కార్డు కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుందని, ఇంతకు ముందు రేషన్ కార్డు కలిగి ఇక్కట్లయితే సంబంధిత అభ్యర్థుల ఆధార్ కార్డు అనుసంధానం కలిగి ఉంటుందని, అర్థి అభ్యర్థులు నూతన కార్లు కొరకు దరఖాస్తు చేసుకున్నట్లయితే తిరస్కరించడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ, మున్సిపల్, సంబందిత శాఖల అధికారులతో మండల స్థాయి బృందాన్ని ఏర్పాటు వేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను 100 శాతం పారదర్శకంగా చేపట్టడం జరుగుతుందని, అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ ఫలాలు అందించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమలో రోడ్లు-భవనాల శాఖ డి ఈ ఈ సిహెచ్ రమేష్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

మొదటి పేజీ తరువాయి...

వేసవిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని, మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ ద్వారా నీటిని సరఫరా చేయలేని ప్రాంతాలకు వాటర్ ట్యాంకులు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటి సరఫరా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో పైప్ లైన్ లేని



గ్రామాలలో ఇండ్ల జాబితా రూపొందించాలని, పథకంలో పైప్ లైన్ లీకేజీ లను గుర్తించి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని తెలిపారు. మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఊరు మందమర్రి చెరువు బఫర్ జోన్ లో అక్రమ నిర్మాణాలు అపాలి

## - యువజన కాంగ్రెస్ చెన్నూర్ అధ్యక్షుడు ఎండి నయీామ్


మొదటి పేజీ తరువాయి...

పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో మంగళవారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఊరు మందమర్రి చెరువు బఫర్ జోన్ లో నిర్మించిన అక్రమ కట్టడాలపై ఆయన తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. చెరువు చుట్టూ సరిహద్దులు లేకపోవడంతో చెరువు బఫర్ జోన్ పరిధిలో గత కొన్ని సంవత్సరాల నుంచి అక్రమ కట్టడాలు వెలుస్తున్నాయని, చెరువు కట్టను ధ్వంసం చేసి రాత్రులు జెసిబితో అక్రమంగా మట్టి పోసి చదును చేసిన కూడా అధికారులు పట్టించుకోకపోవడం లేదని దీనిపై పలు అనుమానాలకు తావిస్తుందని అన్నారు. దీనిపై గతంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, తహసిల్దార్, మున్సిపాలిటీ కమిషనర్ , ఇరిగేషన్ శాఖల అధికారుల దృష్టికి ఆధారాలతో సహా తీసుకెల్లి వినతి పత్రం ఇచ్చినప్పటికీ కూడా వారు ఎందుకు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు కట్టలో చేపడుతున్న అక్రమ కట్టడాలు బఫర్ జోన్ పరిధిలోకి వస్తాయని, తక్షణమే కట్టడాలు ఆపాలని, నిర్మాణం చేపట్టిన కట్టడాలను కూల్చేయాలని మూడు పేజీల ఉత్తరాలు మందమరి మున్సిపల్ కమిషనర్ కు లేఖ రాయడం జరిగిందని, అయినప్పటికి మున్సిపల్ శాఖ ఎలాంటి చర్యలు తీసుకోలేదని, రాష్ట్ర స్థాయి అధికారులతో విచారణ చేయాలని చెరువు హద్దులు గుర్తించాలని, అక్రమ కట్టడాలపై కేసులు నమోదు చేయాలని లేనిపక్షంలో పోరాటం ఉదృతం చేస్తామని సిఎస్ శాంతి కుమార్ ను కలిసి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. దీనిపై మందమర్రి ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు ఆలోచన చేయాలని, కలిసికట్టుగా ఊరు మందమర్రి చెరువును కాపాడుకుందామని కోరారు. ఈ కార్యక్రమంలో మందమర్రి యువజన కాంగ్రెస్ నాయకులు మాజీ చెన్నూర్ నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ వడ్లూరి సునీల్, భీమేని భాస్కర్, సాయి కళ్యాణ్, సుధాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణం, విద్య, పోషణపై దృష్టి సారించాలి

## - ఎంపీడీవో ప్రవీణ్ కుమార్


**వాంకిడి ఏప్రిల్ 15,సూర్య మేజర్ న్యూస్:** మండలంలోని జంబులుదరి గ్రామపంచాయతీ నర్సరీను మంగళవారం ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీలో ప్రస్తుతం 70% జర్మినేషన్ ఉన్నట్లు గుర్తించి, శత శాతం జర్మినేషన్ సాధించేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జీవామృతం తయారు చేసి మొక్కలకు పిచికారీ చేయాలంటూ పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, మెనును పాటించాలని ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చారు. అలాగే, ఆంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి, పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా చిన్నారుల తల్లిదండ్రులకు పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త కూడా పాల్గొన్నారు. తరువాత గ్రామపంచాయతీలోని రికార్డులను పరిశీలించి, పంచాయతీ పరిపాలన పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోతో పాటు ఏపీవో శ్రావణ్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, అంగన్‌వాడీ టీచర్, పాఠశాల ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.



# మునిపెల్లి గ్రామంలో నిర్మల్ ఏ.ఎస్.పి ఆధ్వర్యంలో ఆకస్మిక నిర్బంధ తనిఖీ

**లక్ష్మణ చందా, ఏప్రిల్ 15, సూర్య మేజర్ న్యూస్.**

లక్ష్మణ చందా మండలంలోని మునిపెల్లి గ్రామంలో మంగళవారం వేకువ జామున ఆకస్మిక నిర్బంధతనికి నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీకి ఆధ్వర్యం వహించిన నిర్మల్ జిల్లా ఎ.ఎస్.పి రాజేష్ మీనా 85 వాహనాలు తనిఖీ చేసినట్టు తెలిపారు. సరైన పత్రాలు ఉన్న వాహనాలు విడిచిపెట్టి పత్రలు లేని వాహనాలను సీజ్ చేయడం జరిగింది. ఈ తనిఖీల్లో 80 ద్విచక్ర వాహనాలు, నాలుగు ఆటోలు, ఒక కారు తనిఖీ చేయడం జరిగింది. కార్యక్రమంలో ప్రజలు హెల్మెట్ ధరించాలని, మద్యం తాగి వాహనాలు నడపరాదని, సరైన పత్రాలు లేని వాహనాలు కొనుగోలు చేయకూడదని, పేద విద్యార్థులు ఎవరైనా ఉన్నత చదువుల కోసం సహాయం కొరకు తనను సంప్రదించాలని ఏ.ఎస్.పి రాజేష్ మీనా తెలిపారు. ఈ కార్యక్రమం లో మాట్లాడిన లక్ష్మణ చందా ఎస్.ఐ మాలిక్ రెహమాన్ మాట్లాడుతూ గ్రామాల్లో ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనను కలిసి తెలియజేయ్యాలని తెలిపారు. ఈ నిర్బంధ తనిఖీలో ఏఎస్పీ తో పాటు సోన్ సిఐ గోవర్ధన్ రెడ్డి , సోన్ ఎస్ ఐ గోపీ, లక్ష్మణ చందా ఎస్సై మాలిక్ రెహమాన్, ముగ్గురు ఏ.ఎస్.ఐ లు, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే తనిఖీకి సహకరించిన గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు కమల్కోట వెంకటరెడ్డి, కమల్ కోట రాజారెడ్డి,కొయ్యల మధు, రామ్పెల్లి రమేష్, గ్రామ ప్రజలను పోలీసులు అభినందించడం జరిగింది.



# యువత క్రీడాలల్లో రాణించాలి

## - సీఐ బుద్దె స్వామి

**తిర్యాణి ,సూర్య మేజర్ న్యూస్**

యువకులు క్రీడాలతో పాటు విద్యలోను రాణించాలని సీఐ బుద్దె స్వామి అన్నారు. మంగళవారం మండలంలోని రోంపెల్లి గ్రామంలో వాలిబాల్ జాతీయ క్రీడాకారుడు ఆత్రం గణేశ్ స్మారకర్ధంతో నిర్వహిస్తున్నా వాలిబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ యువత మత్తు పదార్థలకు దూరంగా ఉంటూ ఏర్పార్చుకున్నా లక్ష్యం వైపు అడుగులు వేయాలని సూచించారు. గణేశ్ క్రీడా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోని మండలంకు మంచి పేరును తీసుకోనిరావలన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వాలిబాల్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మైలారం శ్రీనివాస్, పీజీ హెచ్‌ఎం లు నైతం కృష్ణారావు, మడావి గోపాల్.పీడీలు మడావి శేకు, గుండం లక్ష్మణ్, పెందూర్ సుబాక్, కుర్సెంగ శ్రీనివాస్ తదితరులున్నారు.



## జాతీయ రహదారి నిర్మాణంతో దశ తిరిగేనా..?

**భీమిని,సూర్య మేజర్ న్యూస్**

కేంద్ర ప్రభుత్వం తల పెట్టిన జాతీయ రహదారి నిర్మాణ తో భీ మిని మండలం తో పాటు పరిసర ప్రాంతాలు గ్రామాల దష తిరిగేనా... అనే అభిప్రాయాలు వెలు పడుతున్నాయి, రెండేళ్ల కిందట మంచిర్యాల, కుమురంభీం జిల్లాల్లోని పలు మండలాలను కలుపుతూ మహా రాష్ట్రలోని గడ్చిరోలి వరకు 63.2 కిలో మీటర్ల మేర నాలుగు వరుసల గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణానికి అనుమతులు ఇచ్చింది. తాండూరు నుంచి ప్రారంభం కానున్న ఈ జాతీయ రహదారిమంచిర్యాల జిల్లాలోని భీమిని, దహెగాం నుంచి సరిహద్దున ప్రవహిస్తున్న వార్ధా నది మీదుగా.. మహారాష్ట్రలోని గడ్చిరోలీ వెళ్లే జాతీయ రహదారిని కలుపుతుంద ని సమాచారం ,రహ దారికి సంబంధించి పలు ప్రాంతాల్లో భూసేకరణకు సర్వే జరుగుతూ ఉం నట్లు సమాచారం, గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణ పనుల కోసం రెండు జిల్లాల పరిధిలోని మండలాల్లో జాతీయ రహదారి నిర్మాణంతో ఈ ప్రాంత గ్రామాల నుంచి-మహారాష్ట్రల మధ్య రవాణా కారిడార్ కుఅవ కాశం సుగమం కానుంది. తెలంగాణ, మహా రాష్ట్ర, చత్తీస్ గడ్ రాష్ట్రాలకు వెళ్లేందుకు ఎంతో ఉపయోగపడనుంది. మూడు రాష్ట్రాలకు వారధిగా మార నున్న గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణం ..మండలం లోని వ డా ల, లక్ష్మీ పూర్, భీమిని ఊరి గ్రామము దగ్గరి నుంచి జాతీయ రహదారి రావటం తో ఈ ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూన్నారు.

## భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి నూతన ఆర్ ఓ ఆర్ చట్టంలోని హక్కులు, భూ సమస్యల పరిష్కారం పై ప్రతి అధికారి పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలోని అంశాలు, హక్కులపై మండలాల తహసిల్దార్లు, నాయబ్ తహసిల్దార్లు, గిర్ధవార్లు, రెవెన్యూ సిబ్బందికి నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర



ముఖ్యమంత్రి ఈ నెల 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా భూ భారతి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారని తెలిపారు. ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టంలో తీసుకువచ్చిన అంశాలు, హక్కులపై ప్రతి అధికారి ఖచ్చితమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. భూ భారతి చట్టంలో అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, ఏదైనా పట్టా మార్పిడి పై అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ధరణి పోర్టల్ లో అప్పీల్ చేసుకునే అవకాశం లేదని తెలిపారు. రాజస్వ మండల అధికారులకు అప్పీల్ చేసుకుని, అధికారి ఇచ్చిన జడ్జిమెంట్ పై కలెక్టర్ కు, సి.సి.ఎల్.ఎ.కు అప్పీల్ చేసుకునే అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. విరాసత్, కొనుగోలు, గిఫ్ట్ డిడ్, పాలు పంపకం చేసుకునే దానిపై సంబంధీకులకు నోటీసులు జారీ చేసే వీలు ఉందని తెలిపారు. ప్రతి పట్టా మార్పిడికి సర్వేయర్లు మ్యాప్ జత పరచవలసి ఉంటుందని, ఇటువంటి అంశాలపై గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఇందుకుగాను ప్రతి రెవెన్యూ అధికారి చట్టంలోని అంశాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ ఎ.డి. సోమేశ్వర్, తహసిల్దారులు, నాయబ్ తహసిల్దార్లు, గిర్ధవార్లు, మండల సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సతీష్ గ్యాస్ట్రో, లివర్ ఆసుపత్రిలో
# అరుదైన వైద్య చికిత్స






బాలుడి కడుపులోనుంచి తీసిన బటన్ బ్యాటరీ



వైద్యుడు సతీష్ చందర్ గడిగొప్పుల

### - బాలుడు కడుపులో నుంచి బటన్ బ్యాటరీ తీసిన వైద్యుడు
### - వైద్యుడు సతీష్ చందర్ గడిగొప్పుల

**శ్రీరాంపూర్, ఏప్రిల్ 15, సూర్య మేజర్ న్యూస్:** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సతీష్ గ్యాస్ట్రో, లివర్ ఆసుపత్రిలో హైదరాబాద్ ఆసుపత్రి (ఏ ఐ జి) ఏసియన్ ఇనిస్ట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రాలజీ తరహాలో అరుదైన వైద్య చికిత్స 3సంవత్సరాల బాలుడికి, ఆసుపత్రి వైద్యుడు గడిగొప్పుల సతీష్ చందర్ ఆదివారం అరుదైన వైద్య చికిత్సను అందించి ఓ బాలుడి కడుపులో నుంచి బటన్ బ్యాటరీని తీసి పునర్జన్మను ప్రసాధించారు. వివరాల్లోకి వెళ్తే శ్రీరాంపూర్‌కు చెందిన సిరిపురం రాజ్ కుమార్-మౌనిక దంపతుల కుమారుడు ఆదిత్య (3) గత రెండు నెలల నుంచి తినడంలో, మింగడంలో ఇబ్బంది పడటంతో పాటు కడుపులో మంట, నొప్పిగా ఉంది అని ఇబ్బంది పడుతున్నాడు. బాలుడి ఇబ్బందిని చూసిన ఆ బాలుడి తల్లిదండ్రులు గత రెండు నెలల నుంచి జిల్లా కేంద్రంలోని పలు ఆసుపత్రుల్లో చూపించిన ఎంతకి నయం కాకపోవడంతో చివరగా సతీష్ గ్యాస్ట్రో, లివర్ ఆసుపత్రికి తీసుకురాగా పరీక్షించిన వైద్యుడు సతీష్ చందర్ బాలుడికి ఎండోస్కోపీ చికిత్స ద్వారా కడుపులో అల్సర్ ఉన్నట్లు గుర్తించి వెంటనే అల్సర్ ఉన్న భాగం వద్ద క్షుణ్ణంగా పరిశీలించగా బటన్ బ్యాటరీని గుర్తించి బయటకు తీశారు. వైద్యుడు సతీష్ చందర్ మాట్లాడుతూ ఇలాంటి కేసుల్లో సరైన సమయంలో గుర్తించకుంటే ఆలస్యమైన కొద్ది బాలుడికి ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడుతాయని, కానీ అదృష్టవశాత్తు బాబు తల్లిదండ్రులు సరైన సమయంలో తమ ఆసుపత్రికి తీసుకు రావడం వల్ల ఏం కాలేదని, బటన్ బ్యాటరీని బయటకు తీసి, కడుపులో ఉన్న అల్సర్ నయం కావడానికి చికిత్సను అందించామని, తమ వైద్యం వల్ల బాలుడికి ప్రాణాపాయస్థితి తప్పినందుకు నాకు చాలా సంతోషంగా ఉందని వైద్యుడు తెలిపారు. బాబు తల్లిదండ్రులు మాట్లాడుతూ రెండు నెలల నుండి బాబు నరకయాతనను చూడలేకపోయామని తమ బాబుకు చికిత్సలందించి కాపాడిన వైద్యుడికి రుణపడి ఉంటామని ఆ బాలుడి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.



బాలుడు సిరిపురం ఆదిత్య

### ఫారెస్ట్ కన్జర్వేషన్ చట్టం ప్రకారమే
## భూబదలాయింపులు చేపట్టాలి
### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

**నిర్మల్ ఏప్రిల్ 15, సూర్య మేజర్ న్యూస్.**








జిల్లాలో అభివృద్ధి పనుల నిర్వహణలో అటవీ భూముల వినియోగానికి సంబంధించి ఫారెస్ట్ కన్జర్వేషన్ చట్టం మేరకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఫారెస్ట్ కన్జర్వేషన్ చట్టంపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె వర్క్ షాప్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ భూములపై చేపట్టే అభివృద్ధి పనులకు పరివేశ్ పోర్టల్ ద్వారా అనుమతులు పొందాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా స్థాయిలోనే మంజూరు చేసి, అభివృద్ధి కార్యక్రమాలు ఆపకుండా కొనసాగేలా చూడాలని అటవీ అధికారులకు సూచించారు. అటవీ భూముల్లో రోడ్లు, విద్యుత్ స్తంభాలు, ప్రాజెక్టులు, పంచాయతీ భవనాలు తదితర నిర్మాణాల కోసం తప్పనిసరిగా పరివేశ్ పోర్టల్‌లో దరఖాస్తు చేయాలని తెలిపారు. ఒకవేళ ప్రతిపాదిత ప్రాజెక్టు టైగర్ రిజర్వ్ జోన్‌లో ఉంటే కేంద్ర, రాష్ట్ర వైల్డ్ లైఫ్ అధికారుల అనుమతి కూడా తీసుకోవాల్సి ఉంటుందని వివరించారు. జిల్లాలో అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయడానికి అటవీ శాఖ రెవెన్యూ, విద్యుత్, ఇంజనీరింగ్ శాఖలతో సమన్వయంగా పని చేయాలన్నారు. అనంతరం పరివేశ్ పోర్టల్ గురించి అధికారులకు అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఎఫ్ఓ నాగినిబాను, ఆర్డీఓలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ శాఖల అధికారులు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.


## ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి మూల్యాంకనం.

**నిర్మల్ ఏప్రిల్ 15, సూర్య మేజర్ న్యూస్.:** నిర్మల్ లో ఈ నెల 7 వ తేదీ నుండి 15 వ తేదీ వరకు దాదాపు 9 రోజుల పాటు పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం ప్రశాంతంగా ముగిసిందని జిల్లా విద్యాధికారి రామారావు తెలిపారు.మూల్యాంకన కేంద్రంలో అందరి సహకారంతో ఉపాధ్యాయులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్నీ ఏర్పాట్లు చేయడం జరిగిందని, అందువల్ల అందరూ కలిసి ఈ మూల్యాంకనంను విజయవంతం చేసారని ఆయన అన్నారు.ఈ క్యాంప్ లో మన నిర్మల్ జిల్లాకు కేటాయించబడిన 1,27,896 జవాబు పత్రాలు మూల్యాంకనం చేయడం జరిగింది.ఈ మూల్యాంకన కేంద్రంను తరచు ప్రాంతీయ సంయుక్త సంచాలకులు సత్యనారాయణ రెడ్డి కూడా సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా ఆదనవు కలెక్టర్ స్థానిక సంస్థలు ఫైజాన్ అహ్మద్ కూడా క్యాంప్ ను సందర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో క్యాంప్ అధికారి రామారావు, డిప్యూటీ క్యాంప్ ఆఫీసర్లు ముడారపు పరమేశ్వర్, వైవి రమణారెడ్డి,8 మంది సహాయ క్యాంప్ అధికారులు, 58 సీ ఈ లు, 356 ఏ ఈ లు, 123 స్పెషల్ అసిస్టెంట్లు మొత్తం దాదాపు 550 మంది పాల్గొన్నారు.వీరందరి సహకారంతో కోడింగ్,జవాబు పత్రాల మూల్యాంకనం ఎలాంటి పొరపాట్లు లేకుండా, సజావుగా ముగిసిందని ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి క్యాంప్ లో పాల్గొని విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ, అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ కడెం మండల మహిళా అధ్యక్షురాలుగా నుస్రత్ ఫాతిమా

**కడెం,ఏప్రిల్ 15, సూర్య మేజర్ న్యూస్ :**

మండల కేంద్రమైన కడెంకు చెందిన నుస్రత్ ఫాతిమా ను మహిళా కాంగ్రెస్ కడెం మండల ఉపాధ్యక్షురాలుగా నియామకం చేసినట్లు మహిళా కాంగ్రెస్ నిర్మల్ జిల్లా అధ్యక్షురాలు సిహెచ్ భవాని తెలిపారు , ఈ మేరకు మంగళవారం నుస్రత్ ఫాతిమాకు నిర్మల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు,సిహెచ్, భవాని నియామక పత్రాన్ని అందజేశారు . తమకు మండల ఉపాధ్యక్ష పదవి కట్ట పెట్టినందుకు నుస్రత్ ఫాతిమా జిల్లా అధ్యక్షురాలు సిహెచ్ భవాని కు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు ముసుకు గంగవ్వ, కడెం మండల అధ్యక్షురాలు మాదాసు సురేఖ పలువురు మహిళా నాయకురాలు పాల్గొన్నారు.



## దశాబ్దాల కళ నెరవేర్చిన ఎస్ ఐ

**చింతలమానేపల్లి, ఏప్రిల్ 15, సూర్య మేజర్ న్యూస్**

మండలం బాబాపూర్ గ్రామానికి గత కొంత కాలంగా ఆర్టీసి బస్సు సౌకర్యం లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతుండటంతో బాబాపూర్, కొర్చిని, బూరెపల్లి గ్రామస్థులు చింతలమానేపల్లి ఎస్ఐ ఇస్లావత్ నరేష్ దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఎస్ఐ ఇస్లావత్ నరేష్ ఆసిఫాబాద్ డిపో మేనేజర్ తో మాట్లాడి కౌటాల మండలం నుండీ రవింద్రణగార్ మీదుగా బాబాపూర్, బూరెపల్లి కోర్చిని గ్రామాలకు మంగళవారం బస్ సౌకర్యం కోసం కృషి చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఇస్లావత్ నరేష్ చేతులమీదుగా పచ్చజెండా ఊపి బస్సును ప్రారంభించారు. పోలీసుల చోరువతో తమ గ్రామాలకు దశాబ్దాల కళ నెరవేరిందని బాబాపూర్, బూరెపల్లి, కోర్చిని గ్రామాలకు బస్ సౌకర్యం కల్పించిన ఆసిఫాబాద్ డిపో మేనేజర్ కు చింతలమానేపల్లి ఎస్ఐ నరేష్ కు అయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



# ఎస్ సిసిడబ్ల్యుయూ - ఐఎఫ్టియూలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల చేరికలు

**మందమర్రి,ఏప్రిల్ 15, సూర్య మేజర్ న్యూస్.** మందమర్రి ఏరియాలోని సివిల్ కార్యాలయ పరిధిలో విధులు నిర్వహిస్తున్న స్కావెంజర్స్ విభాగానికి చెందిన ఎనిమిది మంది సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు ఎస్ సి సి డబ్ల్యు యు – ఐ ఎఫ్ టి యు లో చేరారు. మంగళవారం (ఎస్ సి సి డబ్ల్యు యు –ఐ ఎఫ్ టి యు) సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు గజ్జి మల్లేష్ కార్మికులకు కండువా కప్పి సంఘంలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గజ్జి మల్లేష్ మాట్లాడుతూ నాడు కాంట్రాక్ట్ కార్మికులను సింగరేణిలో ఏ ఒక్క కార్మిక సంఘం పట్టించుకోలేదనీ, సింగరేణిలో గత రెండు దశాబ్దాలుగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల హక్కులు సౌకర్యాల కొరకు ఎస్ సి సి డబ్ల్యు యు – ఐ ఎఫ్ టి యు సింగరేణి యాజమాన్యంతో కొట్లాడి అనేక హక్కులు సాధించడం జరిగిందనీ అన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల స్థితిగతులను ఎస్ సి సి డబ్ల్యు యు –ఐ ఎఫ్ టి యు క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి 1995 సంవత్సరంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రిజిస్ట్రేషన్ చేసి నాటి నుంచి నేటి వరకు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల తరఫున ఎస్ సి సి డబ్ల్యు యు –ఐ ఎఫ్ టి యు తీవ్రమైనటువంటి కృషి చేసిందని తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులను గోలేటి నుంచి మణుగూరు వరకు ఐక్యం చేసి మిలిటేన్సీ పోరాటాలు పోరాటాలు చేయడం జరిగిందనీ, ఆ పోరాటాల ఫలితంగా అనేక హక్కులు సాధించటం జరిగిందని అన్నారు. జీవో ప్రకారం వేతనాలు, బ్యాంకు ద్వారా వేతనాలు, సీఎంపిఎఫ్, ఇన్సూరెన్స్, బోనస్, ఐడి కార్డు, డ్రెస్, అలాగే పని భద్రత ఏ కాంట్రాక్టర్ మారిన కార్మికులను తొలగించకుండా చర్యలు చేపట్టాలని కోరారు. మందమర్రి లాంటి ప్రాంతాలలో అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర కార్మిక వర్గానికి తెలుసునని అన్నారు. అనేక హక్కులు సాధించి పెట్టిన ఘనత ఎస్ సి సి డబ్ల్యు యు – ఐ ఎఫ్ టి యు కు ఉందని, హక్కులు సాధించాలంటే కార్మికులంతా ఐక్యంగా పోరాడి సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్,శ్రీను,పద్మ,స్వప్న,హారిక,రోజా, శ్రీలత, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ (ముగ్గు వేసే ప్రక్రియ) ప్రక్రియను త్వరిత గతిన పూర్తి చేయాలి
### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.

**నిర్మల్ ఏప్రిల్ 15, సూర్య మేజర్ న్యూస్.** ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ (ముగ్గు వేసే ప్రక్రియ) ప్రక్రియను త్వరిత గతిన పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ ప్రక్రియపై సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఇప్పటి వరకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పూర్తి చేసిన మార్కింగ్ కు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ ప్రక్రియను త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. హౌసింగ్ శాఖ ఏఈ మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు మార్కింగ్ ప్రక్రియను దగ్గరుండి చేయించాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో గోవింద్, పిడి హౌసింగ్ రాజేశ్వర్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపిడిఓలు, తదితరులు పాల్గొన్నారు.



## చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించిన షీ టీం

**కాగజ్నగర్,సూర్య మేజర్ న్యూస్:** పట్టణంలోని నౌగాం బస్తీలో మంగళవారం షీ టీం ఇంచార్జ్ ఏఎస్ఐ సునీత ఆధ్వర్యంలో బస్తీలోని




మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఎవరైనా హింసకు , ఈవ్ టీజింగ్ ,సైబర్ క్రైమ్ లకు ,గురి అయినచో వెంటనే షీ టీంను గానీ సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని ఆమె తెలిపారు.

## పట్టుబడిన వాహనాలకు 17 వ తేదీన వేలంపాట : ఎక్సైజ్ సీఐ రవి.

**కాగజ్నగర్,సూర్య మేజర్ న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారి జ్యోతి కిరణ్ సమక్షంలో ఈ నెల 17వ తేదీ గురువారము ఉదయం 11:00 గంటలకు వివిధ కేసుల్లో అక్రమ రవాణాలో పట్టుబడిన వాహనాలకు ఎక్సైజ్ స్టేషన్ కాగజ్ నగర్ నందు వేలం పాట కలదనీ, ఆసక్తిగలవారు వేలంలో పాల్గొనాలని తెలిపారు. మిగతా వివరాల కొరకు ఎక్సైజ్ స్టేషన్ కాగజ్ నగర్ నందు సంప్రదించి, పూర్తి వివరాలు తెలుసుకుని వేలం పాట లో పాల్గొనాలని కోరిన కాగజ్నగర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ వి. రవి.

సూర్య మేనేజర్ న్యూస్. మామడ మండలం కమల్కోట్లో క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. ప్రతి ఒక్కరూ క్రీడాపోటీలను సద్వినియోగం చేసుకోవాలని నాయకులు పేర్కొన్నారు. బాపురెడ్డి, రాజరెడ్డి, తిరుమల్, గోవర్ధన్ రెడ్డి, నరేష్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, రాజశేఖర్రెడ్డి, క్రీడాకారులు ఉన్నారు.

## ముగిసిన శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**మామడ,సూర్య మేనేజర్ న్యూస్:** మామడ మండలం పొన్కల్ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ముగిశాయి. చివరి రోజు పుష్పయాగం, ద్వాదశారాధన (12రకముల పుష్పలతో స్వామి వారికి అలంకరణ) దేవత ఉద్వాసన, గ్రామ బలి, ఋత్విక్ సన్మానం, ఉత్సవ పరిసమాప్తి నిర్వహించారు. ఇందులో ఆలయ అర్చకులు విజయ సారథి, రామచంద్ర చార్యులు, ఆలయ కమిటీ, గ్రామభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## యుడైస్ ప్లేస్ పై సర్వే ప్రారంభం
### - ఎం ఈ ఓ. వాసాల ప్రభాకర్

**కాగజ్నగర్ , సూర్య మేజర్ న్యూస్:** కాగజ్ నగర్ మండలంలో ఈరోజు నుండి యుడైస్ ప్లేస్ పై థర్డ్ పార్టీ బీఈడీ కాలేజీ, ఆసిఫాబాద్ ట్రైనీ టీచర్స్ తో చేపడుతున్న సర్వే మంగళవారం నుండి ప్రారంభించడం జరిగిందని కాగజ్నగర్ మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ తెలిపారు. మండలంలోని ఎంపిక చేసిన 94 పాఠశాలలను 9 రూట్లుగా విభజించి 9 మంది ట్రైని ఉపాధ్యాయులతో పాటు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ లను కలిపి టీంలు తయారు చేయడం జరిగిందని తెలిపారు. వీరు ఈనెల 21 వ తారీకు వరకు పాఠశాలల భౌతిక వివరాలు పరిశీలన చేసి నివేదికలు సమర్పిస్తారని తెలిపారు. జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ అబీద్ అలీ మాట్లాడుతూ గతంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు యుడైస్ ప్లేస్ లో ఆన్లైన్లో నమోదు చేసిన పాఠశాల వివరాలు భౌతికంగా పరిశీలన చేసి ఏమైనా పొరపాట్లు ఉంటే అప్పటికప్పుడు సరిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిసిఓ మహేష్, ఐఆర్పిలు, సిఆర్పిలు పాల్గొన్నారు.

## జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్.

**నేరడిగొండ ఏప్రిల్ 15 సూర్య మేజర్ న్యూస్ :** బోథ్ మండలంలోని మార్కెట్ యార్డ్ లో నిర్వహించిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంభించారు. మంగళవారం మార్కెట్ యార్డులో జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి అతిథిగా హాజరై జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రంలోనే అమ్మాలని దళారులనమ్మి మోసపోవద్దని రైతులకు ఆయన సూచించారు. ఈ మండల నాయకులు రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీటి బిందువు - జల సింధువు పనుల పరిశీలన

**రెబ్బెన, ఏప్రిల్ 15, సూర్య మేజర్ న్యూస్:** జలవనరుల పెంపు కోసం సింగరేణి సంస్థ చేపట్టిన నీటి బిందువు – జల సింధువు కార్యక్రమంలో భాగంగా చేపట్టిన నీటి కుంటల తవ్వకం పనులను బెల్లంపల్లి ఏరియా జీఎం విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కార్పోరేట్ జీఎం సివిల్ సూర్యనారాయణ,జీఎం ఎన్విరాన్మెంట్ బి సైదులు పరిశీలించారు. గోలేటి గ్రామ శివారుల్లోని పంట పొలాల వద్ద చేస్తున్న పనులను చూశారు. కుంటల తవ్వకం పట్ల సివిల్ అధికారులులకు సూచనలు చేశారు. సింగరేణి సంస్థ చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా భూగర్భ జలాలు పెరిగి రైతులకు సాగునీరు అందుబాటులోకి రానుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డి సివిల్ మదీనా బాష,ఎన్విరాన్మెంట్ అధికారి హరీష్ ఏరియా ఎస్టేట్ అధికారి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్నగర్లో పెరుగుతున్న దొంగతనాలు.
### పోలీసులు నిఘా పెంచాలంటున్న ప్రజలు.

**కాగజ్నగర్, సూర్య మేజర్ న్యూస్:** పట్టణంలోని శాంతినగర్లో క్వార్టర్ నెంబర్ 15లో నివాసముంటున్న ఫిరోజ్ అనే వ్యక్తి తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్ళగా సోమవారం రాత్రి తాళాలు పగలగొట్టి ఇంట్లోకి చొరబడిన దొంగలు 20వేల నగదు ,అర తులం బంగారు ముక్కుపుడక ఎత్తుకెళ్లినట్టు ఇంటి యజమాని ఫిరోజ్ తెలిపారు, స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు వచ్చి విచారణ ప్రారంభించారు. ఈ మధ్యకాలంలో కాగజ్ నగర్ లో దొంగలు రెచ్చిపోతున్నారని పోలీసులు ఇంకా కఠిన చర్యలు తీసుకొని నిఘా పెంచాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే ప్రజలు కూడా తమకు తాము రక్షించుకునే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అలాగే ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లే పక్షంలో చుట్టుపక్కల వారికి స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## డిప్యూటీ లేబర్ కమీషనర్కు ఎస్పిఎం కార్మిక సంఘం వినతి

**కాగజ్నగర్ , సూర్య మేజర్ న్యూస్ :** సిర్పూర్ పేపర్ మిల్స్ ఎంప్లాయిస్ యూనియన్ రిజిస్ట్రేషన్ నెంబర్ 1028 ఆధ్వర్యంలో ఆదిలాబాద్ లోని డిప్యూటీ లేబర్ కమిషనర్ కు మంగళవారం వినతి పత్రం సమర్పించడం జరిగింది మరియు మరియు 2013 నుండి 2024 వరకు యూనియన్ కు సంబంధించిన అన్ని వివరాలు సబ్మిట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా షబ్బీర్ మాట్లాడుతూ నాయకులు వస్తుంటారు పోతుంటారు కానీ కార్మికులకు కష్ట కాలంలో మా యూనియన్ కు సంబంధించినటువంటి ప్రతి ఒక్క యూనియన్ లీడర్ మీకు అండగా నిలిచారు నేను కూడా మీ వెంబడి నడిచాను కాబట్టి మా యూనియన్ కు పూర్తి మద్దతు మీరు తెలిపి పేపర్ మిల్లులో మా యూనియన్ కు మీరు మద్దతు తెలిపి మా యూనియన్ను గెలిపిస్తారని మేము ఆశిస్తున్నాము అని షబ్బీర్ హైమద్ రిజిస్ట్రేషన్ నెంబర్ 1028 జనరల్ సెక్రెటరీ సిరిపూర్ పేపర్స్ లిమిటెడ్ సిర్పూర్ కాగజ్నగర్ తెలిపారు.

## 1028 యూనియన్ కమిటీ సభ్యుల నియామాకం

**మామడ,సూర్య మేజర్ న్యూస్ :** 1028 యూనియన్ కార్యనిర్వాహక అధ్యక్షులుగా తేజబహదూర్ సింగ్ను,ఉపాధ్యక్షులుగా టీ రాజ్ కుమార్ గౌడ్, జనగామ మొండయ్య, ఎన్నం రాజన్న,కోశాధికారిగా పోలవైన రాజమౌళి,యూనియన్ సభ్యులుగా జూపాక ప్రశాంత్ ,ముదం మల్లేష్ శ్రీనివాస్, వార్ల సంతోష్ , సభ్యులందరూ ఉన్నారని తెలియ చేసిన 1028 జనరల్ సెక్రెటరీ షబ్బీర్ అహ్మద్.

## ఈ నెల 17న విశ్వనాథ మహర్షి సౌజన్యంతో ఆయుర్వేద వైద్య శిబిరం

**మందమర్రి, ఏప్రిల్ 15, సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతో పాటు పరిసర ప్రాంత వాసుల ఆరోగ్య సౌకర్యార్థం ఈ నెల 17 వ తారీఖున ఏరియాలోని సీఈఆర్ క్లబ్ లో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సింగరేణి యాజమాన్యం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కీళ్ళు, మోకాళ్ళ నొప్పులు, బిపి, షుగర్, పక్షవాతం, అజీర్ణం, మలబద్ధకం, అస్తమా, స్త్రీ సంబంధిత, దీర్ఘకాలిక వ్యాధులకు గురువారం ఉదయం 10 నుండి సాయంత్రం 6 గంటల వరకు సిఈఆర్ క్లబ్ లో (మాతా రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద, హైదరాబాద్) ఆయుర్వేద వైద్యులు విశ్వనాథ మహర్షి సౌజన్యంతో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని, ఈ వైద్య శిబిరానికి ఇంతకు మునుపు హాజరైన వారు, కొత్తగా వైద్యం కోసం వచ్చే వారు అందరూ హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి యజమాన్యం తెలిపారు.

## శ్రీ కృష్ణవేణి హై స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్స్ డే ఉత్సవాలు

**నస్పూర్, ఏప్రిల్ 15, సూర్య మేజర్ న్యూస్:** శ్రీ కృష్ణవేణి హై స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ ను ఘనంగా నిర్వహించారు. మంగళవారం నస్పూర్, విద్యానగర్ లోని శ్రీ కృష్ణవేణి హై స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్స్ డే ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బత్తినిదేవన్న మాట్లాడుతూ, విద్యార్థులకు చిన్నతనం నుండే విద్యతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మెదడుకు పదును పెట్టే చెకుముకి టాలెంట్ టెస్ట్ లాంటి పోటీలు సైతం నిర్వహిస్తూ, కరాటే, యోగా లాంటి వివిధ కార్యక్రమాలలో విద్యార్థులను ప్రోత్సహించడమే కాకుండా వారి టాలెంట్ గుర్తించేందుకు సాధన చేస్తున్నామని తెలిపారు. పోటీల్లో రాణిస్తున్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు(సర్టిఫికెట్స్) ఇస్తున్నామని, సమ్మర్ హాలిడేస్ లలో పిల్లలను ఒక కంట కనిపెడుతూ ఉండాలని, ఎండ తీవ్రత అధికంగా ఉండడం వల్ల పిల్లలు ఎండకు బయటికి వెళితే ఎండ దెబ్బ తాకి వివిధ అనారోగ్యాల బారిన పడతారని, విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వేసవి కాలం ముగిసే వరకు పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

